క్లుప్తంగా

నేడు నల్లంగాడులో ఎన్నికల ప్రచారం

బంగారుపాళెం: మండలంలోని నల్లంగాడు గ్రామ పంచాయతీలో శుక్రవారం ఉదయం 7 గంటలకు పూతలపట్టు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మండల పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి తెలిపారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని కోరారు.

వరసిద్ధుని సేవలో హైకోర్టు జస్టిస్



చిత్రపటం అందజేస్తున్న ఆలయ అధికారులు

కాణిపాకం(చిత్తూరు రూరల్): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని గురువారం కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అశోక్ ఎస్ కినాగి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి స్వామి దర్శన భాగ్యం కల్పించారు. వేద పండితులు ఆశీర్వచనాలతో పాటు స్వామి చిత్ర పటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, అధికారులు వాసు, రమేష్ పాల్గొన్నారు.

సూర్యప్రభపై లోకాభిరాముడి చిద్విలాసం



సూర్యప్రభ వాహనంపై దర్శనమిస్తున్న శ్రీకోదండరామస్వామి

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు గురువారం ఉదయం 8 గంటలకు స్వామి వారు సూర్యప్రభ వాహనంపై కొలువై లోకాభిరాముడు తేజోవిలాసంతో విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. ఉదయం 10.30 గంటలకు ఆలయ ఆవరణలో శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామస్వామి వారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు.. రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు స్వామివారి చంద్రప్రభ వాహన సేవ వేడుకగా నిర్వహించారు. తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, కంకణభట్టర్ సీతా రామాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్ పాల్గొన్నారు.

తిరుపతిలో ఎగ్జిబిషన్ ప్రారంభం



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న మేయర్ డాక్టర్ శిరీష

తిరుపతి కల్చరల్: నగరంలోని టీఎంసీ రోడ్డు, డీబీఆర్ హాస్పిటల్ వెనుకనున్న యాలమూరి పార్క్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను గురువారం రాత్రి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ డాక్టర్ శిరీష హాజరై భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఎగ్జిబిషన్ నిర్వాహకుడు బి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో సరికొత్త అనుభూతిని కలిగించే విధంగా 200 అడుగులకుపైగా అతి పెద్ద చేప ముఖద్వారంతో ఆకర్షణీయంగా ఏర్పాటు చేశామన్నారు. వీవీ.లక్ష్మి, దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, యాలమూరి శ్రీనివాసులు, యాలమూరి నరేంద్ర, పులిగోరు బుజ్జి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి వైద్యం కోసం..



హేమాద్రి తల్లిదండ్రులకు ఆర్థికసాయం చేస్తున్న కళాశాల వైస్ చైర్మన్ సునీల్‌రాజ్

కుప్పం రూరల్: లుకేమియా వ్యాధితో బాధపడుతున్న తమ కళాశాల విద్యార్థికి హేమాద్రికి కుప్పం ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు ఆర్థికసాయం చేశారు. శాంతిపురం మండలానికి చెందిన హేమాద్రి కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో 3వ సంవత్సరం కంప్యూటర్స్ చదువుతున్నాడు. అతడు లుకేమియా బారిన పడ్డాడు. వైద్యానికి అధిక మొత్తంలో ఖర్చు అవుతుండడంతో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు చందాల రూపంలో రూ.1.20లక్షలను సేకరించారు. ఈ మొత్తాన్ని కళాశాల వైస్ చైర్మన్ సునీల్‌రాజ్ హేమాద్రి తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ భాస్కరన్, ప్రవీణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేలు జరిగి ఉంటేనే ఓటేయండి





మురకంబట్టులో ప్రచారం చేస్తున్న విజయానందరెడ్డి, గుడిపాల: వెంగమాంబపురంలో మహిళలతో మాట్లాడుతున్న విజయానందరెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చారని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించారని, అందుకే ఫ్యాను గుర్తుపై ఓటు వేసి మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతు నివ్వాలని చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి కోరారు. నగరంలోని మురకంబట్టులో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేసి సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ చేర్చిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. చంద్రబాబు దొంగ హామీలతో మళ్లీ ఎన్నికలకు వస్తున్నారని వారి మాయమాటలకు మోసపోవద్దని హితువు పలికారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన వ్యక్తి జగనన్న అని, మరోసారి ఆయన ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో మరింత సంక్షేమం అభివృద్ధి జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. చిత్తూరుని ఎలా అభివృద్ధి చేయాలో ప్రణాళిక ఉందని ప్రజలు ఆశీర్వదిస్తే అవి చేసి చూపిస్తానన్నారు. ఏదో ఒక నెపంతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్న టీడీపీ నాయకులను నమ్మి బలికావద్దన్నారు. కార్యక్రమంలో చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, కార్పొరేటర్లు నవీన్‌కుమార్, సహదేవన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ ఎన్నికల్లో విజయం వైఎస్సార్‌సీపీదే

గుడిపాల: రాష్ట్రంలో ఎవరెన్ని పొత్తులు పెట్టుకున్నా చివరకు విజయం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని చిత్తూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి అన్నారు. వెంగమాంబపురం పంచాయతీలో గురువారం స్థానిక సర్పంచ్ నవీన్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, పవన్‌లకు గెలిచే దమ్ములేక పొత్తులు పెట్టుకుంటున్నారని విమర్శించారు. మీకు మేలు జరిగితే ఓటు వేయండని అడిగే దమ్మున్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తెల్లవారుజామునే పింఛన్ అందాలన్నా, పిల్లల చదువులు సక్రమంగా సాగాలన్నా, ఖరీదైన వైద్యం పేదలకు అందాలన్నా ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలన్నారు. ప్రతి పంచాయతీలోనూ గ్రామ సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్, ఆర్బీకేలను కట్టించి గ్రామంలోనే పాలన అందిస్తున్నట్లు చెప్పారు. గతంలో సర్టిఫికెట్ల కోసం కాళ్లరిగేలా మండల కేంద్రాలకు వెళ్లే వారని ప్రస్తుతం సేవలన్నీ సచివాలయాల ద్వారా ఇంటివద్దకే అందుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ రమ్య, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు మధుసూదన్‌రెడ్డి, రజినీకాంత్, మధుసూదన్‌రాయల్, వైఎస్సార్‌సీపీ నాయకులు శిలంబరసన్, ఆకాష్, బాలాజీ, నవీన్‌కుమార్, రాజా, యోవాన్, గంభీరం, సెల్వంలతో పాటు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

రంజాన్ ప్రార్థనలో విజయానంద రెడ్డి

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలోని ఈద్గాలో గురువారం జరిగిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానంద రెడ్డి హాజరయ్యారు. కాసేపు మత పెద్ద ప్రసంగాన్ని ఆలకించారు. అనంతరం ముస్లింలతో పాటు ప్రార్థన చేశారు. అనంతరం ముస్లింలను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



ప్రార్థనలో పాల్గొన్న విజయానంద రెడ్డి

ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం..



క్రిష్ణజమ్మాపురం పంచాయతీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గుడిపాల: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జనార్దన్, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని క్రిష్ణజమ్మాపురం పంచాయతీలో గురువారం సాయంత్రం వారు ఎన్నికల ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మధుసూదన్‌రెడ్డి, మురళి, రజినీకాంత్, మధుసూదన్‌రాయల్, మంజునాథ్, శిలంబరసన్, సాయిక్రిష్ణ, రాకేష్, క్రిష్ణన్‌తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

రుయాలో తగలబడిన వ్యర్థాలు

తిరుపతి తుడా: తిరుపతి రుయా ఆసుపత్రిలో అధికారుల నిర్లక్ష్యం మరోసారి వెలుగు చూసింది. నిబంధనలకు విరుద్ధంగా టన్నులకొద్దీ చెత్తను నిల్వ చేయడంతో గురువారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. శానిటేషన్ నిర్వహణలో సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. రుయాలో సేకరించిన చెత్తను ఎప్పటికప్పుడు తరలించే బాధ్యత సంబంధిత కాంట్రాక్టు సంస్థదే. రుయా పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రతినెలా సుమారు రూ.60 లక్షల మేర ఖర్చు చేస్తోంది. అయితే చెత్తను తరలించకుండా టీబీ వార్డు పక్కన టన్నుల కొద్దీ చెత్త, బయో మెడికల్ వ్యర్థాలను నిల్వ చేశారు. గురువారం ఈ చెత్త దగ్ధమైంది. దీంతో వెలువడిన పొగతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫైరింజన్ మంటలను అదుపు చేసింది. గంటల తరబడి పొగ వెలువడడంతో రోగులు అనారోగ్యానికి గురయ్యారని వైద్యులు పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టు సంస్థపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పూలే సేవలు చిరస్మరణీయం



పూలే విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పిస్తున్న విజయానంద రెడ్డి

చిత్తూరు రూరల్: జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని, ఆయన కృషి ఫలితంగానే మహిళలు నేడు విద్యారంగంలో రాణిస్తున్నారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానంద రెడ్డి కొనియాడారు. పూలే జయంతి సందర్భంగా గురువారం చిత్తూరు నగరం పీసీఆర్ సర్కిల్‌లోని పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జ్యోతిరావుపూలే చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. నేటి యువత పూలే బాటలో పయనించి మంచి పేరు తేవాలని సూచించారు. అనేక పాఠశాలలను నెలకొల్పిన పూలే ఉన్నతవిద్య కోసం ఎనలేని కృషి చేశారన్నారు. సమాజంలో చదువు ద్వారానే విజ్ఞానం వస్తుందని, ఫలితంగా బడుగు బలహీన వర్గ ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని భావించారని చెప్పారు. అందుకోసం ఆయన మహిళలకు అక్షర జ్ఞానం కల్పించాలని సంకల్పించారని మహిళలను అక్షరాస్యులుగా చేయడంలో పూలే చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం శ్రమిస్తూ ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు జ్ఞాన జగదీష్ పాల్గొన్నారు.

జగనన్న కోసం యువత ప్రచారం



గ్రామాల్లో ప్రచారం చేస్తున్న యువకులు

తవణంపల్లె: మండలంలోని తొడతర పంచాయతీలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, వైఎస్సార్‌సీపీ చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తొడతర యువకులు గురువారం విస్తృతంగా తిరిగి ప్రచారం చేశారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వ పథకాలు ఇంటింటికీ రావాలంటే ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా చేసుకోవాలని అభ్యర్థించారు.

కూటమికి గుణపాఠం తప్పదు

- 99 శాతం హామీలను నెరవేర్చిన నాయకుడు సీఎం జగన్
- పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్



బంగారుపాళెం: కీరమందలో ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్

బంగారుపాళెం: విశ్వసనీయత లేని కూటమికి ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదని పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. మండలంలోని కీరమంద గ్రామ పంచాయతీ పరిధిలోని కీరమంద, కామాక్షిపురం, వేపనపల్లె, గౌరీనారాయణపురం ఎస్టీ కాలనీలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మాటతప్పని, మడమ తిప్పని నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. 99 శాతం వాగ్దానాలను నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ప్రజలకు మంచి చేసే అవకాశం ఉన్నా ఎందుకు చేయలేదో ప్రజలు ఆలోచించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చూసి వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలని కోరారు. ఓటమి తప్పదని తెలుసుకుని చంద్రబాబు పూటకో మాట, రోజుకో వాగ్దానం చేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేయడం ఆయన నైజమన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థపై అవాకులు, చెవాకులు పేలిన చంద్రబాబు ఇప్పుడు మాటమార్చి కొనసాగిస్తామని చెప్పడం ఆయన నిలకడలేని తత్వానికి నిదర్శనమన్నారు. పథకాలు ఇస్తూ పోతే రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని చెప్పిన బాబు, ఇప్పుడేమో తాను ఇంట్లో ఎంతమంది చదివితే అంతమందికి అమ్మఒడి ఇస్తానని చెప్పడం ఆయన నీచ రాజకీయాలకు అద్దం పడుతోందని విమర్శించారు. నయాపైసా లంచం లేకుండా ఇంటిముంగిటకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని తెలిపారు. ప్రజా రంజక పాలన కోసం మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, మండల పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, స్థానిక సర్పంచ్ సిద్దే రాజా, ఎంపీటీసీ సభ్యుడు రవీంద్ర, సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, ఈడిగ, కురబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు ఎల్లప్ప, అమరనాథ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రఘుపతిరాజు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, జిల్లా ఎస్సీసెల్ కార్యదర్శి జయకుమార్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుబ్రమణ్యం, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు నాగరాజ, యూత్ అధ్యక్షుడు జగదీష్, మాజీ సర్పంచులు రమేష్, గోవిందరాజులు, కీరమంద సాంబయ్య, నరసింహులు, మొగిలివారిపల్లె సర్పంచ్ శ్రీనివాసులు, సోషియల్ మీడియా కో–ఆర్డినేటర్ రెడ్డెప్ప, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం



చింతలగుంట ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు

చిత్తూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకుందామని...సంక్షేమ ఫలాలను పొందుదామని జెడ్పీటీసీ ఎం.ఎస్ బాబునాయుడు పిలుపునిచ్చారు. చిత్తూరు మండలం చింతల గుంట గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివద్ధిని వివరించారు. వైఎస్సార్ సీపీకి ఓటు వేసి మళ్లీ జగనన్నను సీఎం చేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా మహమ్మారిరాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన సమయంలో టీడీపీ జాడ ఎక్కడా కనిపించలేదన్నారు. చంద్రబాబు అవసరాలకు మాత్రమే రాష్ట్రంలో రాజకీయాలు చేసి, ఎన్నికలయ్యాక తెలంగాణకు వెళ్లిపోతారని చెప్పారు. రాష్ట్ర ప్రజల బాగోగులతో బాబుకు సంబంధం లేదన్నారు. ప్రజలకు మంచి చేసే నాయకుడు ఒక్క జగనన్న మాత్రమేనని గుర్తు చేశారు. ఐదేళ్లలో ఆర్థిక కష్టాలు వెంటాడినప్పటికీ సంక్షేమం ఆగలేదన్నారు. మళ్లీ సంక్షేమం, అభివృద్ధి కావాలంటే ఈ ఎన్నికల్లో జగనన్నను సీఎంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ త్యాగరాజులు, నాయకులు అమర్ నాథ్ రెడ్డి, సంపత్, నాగేంద్ర, భాస్కర్ నాయుడు, రాబర్ట్, జయపాల్, మనోహర్, భాస్కర్, దిలీప్, సుదర్శన్, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో రంజాన్



హాజరైన ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న మతపెద్ద

బంగారుపాళెం: దాన ధర్మాలకు ప్రతీకైన రంజాన్ పండుగ పర్వదినాన్ని గురువారం మండలంలోని ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ముస్లింలు కొత్త దుస్తులు ధరించి ఉదయం 8.30 గంటలకు బంగారుపాళెం జామియా మసీదు వద్దకు చేరుకున్నారు. మసీదు నుంచి ప్రదర్శనగా మొగిలివెంకటగిరి గ్రామ సమీపంలో గల ప్రత్యేక ప్రార్థనా స్థలం(ఈద్గా) వద్దకు చేరుకున్నారు. అక్కడ రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.

ఘనంగా రంజాన్

ఐరాల: ముస్లింల పవిత్రమాసం రంజాన్ ముగింపు సందర్భంగా గురువారం రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ముస్లింలు ఉదయం నుంచే ఆనందోత్సాహాలతో మసీదులు, ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక జామియా మసీదు నుంచి ముస్లింలు ప్రార్థనలు చేసుకుంటు వీఎస్.అగ్రహారం వద్ద ఉన్న ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక పండుగ నమాజ్ చదివి సర్వ మానవాళి క్షేమం కోరుతూ అల్లాను వేడుకున్నారు. హిందు, ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆర్థిక సోమత కలిగిన కొందరు ముస్లింలు దానధర్మాలు చేశారు.

పేదలకు అన్నదానం

పూతలపట్టు: మండలంలోని ముస్లింలు గురువారం రంజాన్ పర్వదినం సందర్భంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే మండల కేంద్రంలోని మసీదుకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నా పెద్దలు పరస్పరం ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు.

ఈద్గాలో సామూహిక ప్రార్థనలు

తవణంపల్లె: మండలంలోని ముస్లింలు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో సంతోషంగా జరుపుకొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని అరగొండ, పొన్నేడుపల్లె, గాజులపల్లె, ఎగువ తవణంపల్లె, జెట్టిపల్లె, మత్యం, మత్యం క్రాస్‌లోని ముస్లింలు భక్తితో రంజాన్ పండుగను జరుపుకున్నారు. అరగొండలో ముస్లింలు దర్గా నుంచి అల్లాను ప్రార్థిస్తూ ఈద్గాకు చేరుకున్నారు. మతగురువులు ఈద్గాలో అల్లా గురించి ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ పండుగ గురించి వివరించారు. ఈద్గా నుంచి ముస్లింఉ మసీదుకు చేరుకొని పెద్దలను స్మరించుకున్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి జి.కరీం ఇంటి దగ్గర కేక్ కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు. రంజాన్ సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు.

అల్లా సూక్తులు పాటించాలి

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలో గురువారం రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గిరింపేట, మిట్టూరు, బజారు వీధి, రాంనగర్ కాలనీ, గంగనపల్లి మసీదుల్లో ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు కొత్త దుస్తులు ధరించి ప్రార్థనలో పాల్గొన్నారు. అలాగే గిరింపేటలోని ఈద్గాకు మత పెద్దతోపాటు ముస్లిం సోదరులు ర్యాలీగా తరలివచ్చారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేసి పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ పర్వదిన ఉద్దేశించి మతపెద్ద ప్రసంగించారు. ముస్లింలు అల్లా సూక్తులను పాటించాలన్నారు. మంచి మార్గంలో నడవాలని సూచించారు. ప్రజలకు మంచి చేయడంతో పాటు పేదలకు తన వంతు సాయం చేయాలన్నారు.



అరగొండలో ఇంటి దగ్గర కేక్‌కట్ చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు కరీం









తవణంపల్లె: అరగొండ మసీదు నుంచి ఈద్గాకు వెళుతున్న ముస్లింలు, పూతలపట్టు: భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు, ఐరాల: ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు, బంగారుపాళెం: ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు